విద్యార్థులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మెగా జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్, జనవరి 30 : విద్యార్థులు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించి మట్లాడారు. విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. ఈ జాబ్ మేళాలో సాఫ్ట్‌వేర్, నాన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు 15 ఉన్నాయని తెలిపారు. జాబ్‌మేళాకు 250 మంది అభ్యర్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారామ్ తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ విప్ ఐలయ్య గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, సరస్వతి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నాగమణి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఈసారపు యాదగిరి, నీలం పద్మ, గుత్తా శమంతారెడ్డి, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని ఎంపీ చామలకు వినతి


ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు

చౌటుప్పల్, జనవరి 30 : ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని చౌటుప్పల్, భువనగిరి ప్రాంతాల రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ మున్సిపాలిటీల్లో అలైన్‌మెంట్‌ను 28 కిలోమీటర్ల నుంచి 40కిలోమీటర్లకు మార్చాలన్నారు. ఉత్తర భాగం టెండర్ ప్రక్రియను ఆపాలని, ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసి తమకు సహకరించాలని కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు బాధితులు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో భూ నిర్వాసితులు దబ్బేటి రాములు గౌడ్, మారుపాక లింగంగౌడ్, జాల వెంకటేశ్ యాదవ్, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, దశరథగౌడ్ ఉన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించాలి : సాయిశోభ

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న స్పర్శ్ సంస్థ సభ్యులు

భువనగిరి అర్బన్, జనవరి 30 : కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.సాయిశోభ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపియన్‌ను ఫిబ్రవరి 13వరకు కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తారన్నారు. మొదటి రోజు జిల్లాలోని 21 ఆరోగ్య కేంద్రాల్లో, 99 ఆయుష్మాన్ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రతిజ్ఞ చేయించారని తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, డాక్టర్ నిరోష, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ పి.రవీందర్‌రెడ్డి, డాక్టర్లు పి.రాములు, కె.మాధవి, బి.బస్వరాజు, అజ్మీర, రమేశ్‌నాయక్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాకుంభ సంప్రోక్షణను వైభవంగా నిర్వహించాలి

- రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

యాదగిరిగుట్ట, జనవరి 30 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య విమాన గోపురంలో భాగంగా ఫిబ్రవరి 23న నిర్వహించే మహాకుంభ సంప్రోక్షణను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.శ్రీధర్ అన్నారు. ఆలయ దివ్య విమాన గోపురం స్వర్ణ తాపడం పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం కొండపైన వీవీఐపీ అతిథి గృహంలో జిల్లా అధికారులు, ప్రధానార్చకులు, ఆలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాకుంభ సంప్రోక్షణకు చేపట్టాల్సిన చర్యలు, సదుపాయాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పుణ్య నదుల నుంచి పవిత్ర జలాలను సేకరించే పనులను ఆయన ప్రారంభించారు. వెండి కలశాలలో నదీ జలాలను సేకరించేందుకు దేవస్థాన అర్చకులు, వేదపండితులు బయల్దేరారు. కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అదనపు డిప్యూటీ కమిషనర్ లక్ష్మీకాంతరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు, ప్రధానార్చకులు నల్లన్‌ధీఘశ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు, ఏసీపీలు సైదులు, రమేశ్, అగ్నిమాపక, ఇంజినీరింగ్, పోలీసు అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను మరువద్దు

కలెక్టర్ కార్యాలయంలో మహనీయులకు నివాళులర్పిస్తున్న కార్యాలయ అధికారులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 30 : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను నిత్యం స్మరించుకోవాలని, వారిని మరువద్దని వివిధ శాఖల అధికారులు పేర్కొన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహనీయులకు నివాళులర్పించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ట్రాఫిక్ సీఐ

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తున్న ట్రాఫిక్ సీఐ కృష్ణ

యాదగిరిగుట్ట, జనవరి 30 : రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించగలమని ట్రాఫిక్ సీఐ వై.కృష్ణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించాలన్నారు. కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతి వేగం అనర్థదాయకమని, మద్యం సేవించి వాహనం నడుపవద్దని సూచించారు. ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సలీం, మహేందర్‌రెడ్డి, కాశి, నరేశ్, హనుమంతు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి మున్సిపల్ కమిషనర్ బదిలీ

భువనగిరి అర్బన్, జనవరి 30 : భువనగిరి మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి హైదరాబాద్ జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రామలింగం భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.


యాదగిరిగుట్టలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ నరహరి


బీబీనగర్ : గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూదాన్ పోచంపల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- సీఎంకు జ్ఞానోదయం కలుగాలని గాంధీ విగ్రహాలకు వినతులు
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 30 : తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 420 రోజులు గడుస్తున్నా ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్రి నర్సింహ, నాయకులు చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం, విద్యాసాగర్, సత్తిరెడ్డి, ధన్వంత్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, పాండురంగానాయక్, భిక్షపతి, గిరి, సత్తయ్య, రమేశ్, కిరణ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

సీఎంకు జ్ఞానోదయం కలుగాలని..

యాదగిరిగుట్ట : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, 420 హామీలను నెరవెర్చేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జ్ఞానోదయం కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా గాంధీ చిత్రపటాలకు వినతిపత్రాలు అందజేసి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీ కార్డును, 420 హామీలను పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. నాయకులు మిట్ట వెంకటయ్య, ముక్కర్ల సతీశ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, చంద్రం, అశోక్, నర్సింహ, నజీర్, సతీశ్, శ్రీనివాస్, దావూద్, రమేశ్, రామస్వామి, బాబా, యాకూబ్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాకలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బక్క రాంప్రసాద్, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, నాయకులు జంగ స్వామి, విజయ్‌కుమార్, కృష్ణ, సత్యం, ప్రవీణ్, పాండు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంతోపాటు, పాముకుంట, బేగంపేట, పుట్టేగూడెం, పారుపల్లి గ్రామాల్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, జశ్వంత్, నర్సింహులు, వీరేశం, సుదర్శన్, రమేశ్, పుల్లయ్య, సిద్దులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎండీ.ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్, రంగారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటేశ్, ఎండీ.యూకూబ్, భిక్షం, కిష్టయ్య, రమేశ్, శివ, పరశురాములు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని గాంధీజీ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, నాయకులు రవి, బద్దునాయక్, భాస్కర్‌నాయక్, షరీఫ్, చంద్రమౌళి, సాయి, యాదగిరి పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని గాంధీ పార్కులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు జడల అమరేందర్‌గౌడ్, ఎనబోయిన ఆంజనేయులు, ఎడ్ల సత్తిరెడ్డి, బీరు మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రమేశ్, వెంకట్‌గౌడ్, రాజశేఖర్, పాండు, చందు, అశోక్, పద్మ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, ఆశోక్, సంతోష్‌రెడ్డి, రవికుమార్, మోహన్ రెడ్డి, నగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, నాగరాజు, రాము, నరేశ్, కృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, నాయకులు కోట మాల్లారెడ్డి, బాతుక లింగస్వామి, నోముల మాధవరెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, మహిపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లేశ్, మల్లారెడ్డి, కృష్ణ, సుధాకర్‌రెడ్డి, శ్రవణ్, నర్సింహ, బాలయ్య, మల్లేశ్, సీతయ్య, లింగస్వామి, నర్సిరెడ్డి, దశరథ, అంజయ్య, రాజమణి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, మల్లేశం గౌడ్, బాలరాజు, వెంకటేశం యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, పర్వతాలు యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, నర్సింహగౌడ్, మహేశ్ గౌడ్, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్ పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మొరిగాడి వెంకటేశ్, కొలుపుల హరినాథ్, బింగి రవి, బేతి రాములు, సంతోష్, వెంకటేశ్, శ్రీనివాస్, ఫయాజ్, మధు, శ్రీధర్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కాలేపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, నాయకులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బురాన్, కానుగంటి కొమురయ్య, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్, మహేశ్, ప్రశాంత్, సాయికిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, నాయకులు పాచ్యానాయక్, సత్యనారాయణ, ఉపేందర్, భరత్, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, వెంకటేశ్, నర్సింహ, శాంతాచారి, భాస్కర్, రాజు గౌడ్, శ్రీకాంత్, యాదగిరి పాల్గొన్నారు.

హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టం

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

ఆత్మకూరు(ఎం), జనవరి 30 : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా 420 హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టకుండా అడుగడుగునా నిలదీస్తామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420రోజులైనా హామీలను నెరవేర్చకుండా చేసిన మోసానికి నిరసనగా గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. మండలంలోని ఒక చిన్న గ్రామాన్ని ఎంపిక చేసి 4పథకాలు అమలు చేయడం సరికాదన్నారు. అన్ని గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందివ్వాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ, రైతుభరోసా అందివ్వకుండా మోసం చేస్తుందని, రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగుతుందని అన్నారు. స్థానిక సంస్థలతోపాటు ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు ఉప్పలయ్య, కవిత, ఇంద్రారెడ్డి, వెంకటేశ్ గౌడ్, అంజిరెడ్డి, స్వామి, శంతన్‌రాజు, మల్లేశ్, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి కోమటిరెడ్డికి లేదు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 30 : కేటీఆర్‌ను విమర్శించే స్థాయి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గురువారం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. కొన్ని రోజులు రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టాలని, మరికొన్ని రోజులు హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ హామీలను పక్కన పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఉద్యోగస్తులతో వెట్టిచాకిరీ చేయిస్తూ సమయానికి వేతనాలు అందించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేశ్, నాయకులు సురేశ్, విజయ్, అశోక్, బాలరాజు, కిరణ్, బాలరాజు, సందీప్‌కుమార్, నవీన్, యాకూబ్, షరీఫ్, మనోహర్, బషీర్, లక్ష్మణ్, నరసింహ, కొండల్, చంద్రమోహన్, శేషు, సాయికుమార్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు వినతి పత్రాలు అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి, డేగల పాండరి, అప్రోజ్, స్వామి, రాజు, మారయ్య, నరేశ్‌రెడ్డి, రాంచందర్, శ్రీశైలం, రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నబోయిన రమేశ్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చిప్పలపల్లి మహేంద్రనాథ్, యాకూబ్‌రెడ్డి, శ్రీను, అంజయ్య, అనిల్, పిచ్చయ్య, పద్మారెడ్డి, ఇంద్రజ్యోతి, మల్లేశ్, ఆంథోని పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, నాయకులు రాములు, శ్రీనివాస్, ఉమారమేశ్, అశోక్, నర్సింహ, ఆమేర్, బలరాం, ఎస్‌కే చాంద్, వెంకటేశ్, సంతోష్, మల్లేశం, రాము, శివ, అల్లయ్య, శ్రీధర్, అమరేందర్ రెడ్డి, రాజు, పద్మయ్య, మల్లేశం, అంజద్, స్వామి, సాయి, లింగయ్య పాల్గొన్నారు.


ఆలేరు టౌన్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు రూరల్ : కొలనుపాకలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేటలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మోటకొండూరు : కాలేపల్లిలో గాంధీ విగ్రహానికి..

తుర్కపల్లి : గాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల : గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం : గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు


భువనగిరి అర్బన్ : గాంధీ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చౌటుప్పల్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరులో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చౌటుప్పల్ రూరల్, జనవరి 30 : మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా కాటేదాన్‌కు చెందిన కంసాలి వీరభద్రయ్య(43) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్‌లో నివాసం ఉంటున్న వీరభద్రయ్య తన స్నేహితుడు విజయసాయిరెడ్డితో కలిసి బుధవారం బయటకు వెళ్లాడు. అదేరోజు రాత్రి చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని దివీస్ పరిశ్రమ వద్ద నేషనల్ హైవే 65 దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో వీరభద్రయ్య తీవ్ర గాయాలై మృతిచెందాడు. మృతుడి తమ్ముడు బాలబ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చౌటుప్పల్, జనవరి 30 : పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో గంజాయి విక్రయిస్తున్న